హోమియోపతీ మందులు,

మావద్ద అన్నివరకములు హోమియోపతీ మందులు. ద్వాదశ లవణములు, టానికులు, మదరు టించర్లు, మాత్రలు వగైరా హోమియోపతీ పరికరము లన్నియు సరసమైన ధరలకుదొరుకును.

తెలుగు యింగ్లీషు వైద్యగ్రంథములు మీకు కావలసిన పన్నిండ్లజాబితాలు నేయగలము: కేటలాగు చౌకము.

Xరణ్ణతి హోమియో స్టోర్సు,
మచిలీపట్టణము, ఏ. గో॥ జిల్లా.

ఇపుడు మద్రాసు సెంట్రల్లో
జయ మహాకాళి
తేక విక్రం – భేతాళ్
నిరూప రాయ్, ఉల్లాస్, సాహసి మోహన్, లలిత పవార్ నటించిన చిత్రం.
రోజూ 3 ఆటలు.





వ్యాపారభోగట్టాలకు దిగువ అడ్రెసుకు వ్రాయండి.

ads

ఇండియా సిలికేట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
ట్రేజర్ స్క్వేర్, కోయంబత్తూరు.
Grams: "SILICA" ఫోన్. 576



అందరకు ఉపకరించే "గెడిశెకెవర్"

1. వర్తకానికి సంబంధించే బోగస్లు	రు 5-0-0
2. లాభం, రిపోర్టులకు ...	రు 1-12-6
3. జీతం, కూలీలకు ...	రు 1-4-0
4. పన్ను, వెర్కింగుకు ...	రు 3-8-0

పోస్టేజి ప్రత్యేకము. వివరములకు
గెడిశెకెవర్, (రా. పి.) కెంపుమారాజు 2.

టెండరు నోటీసు

భీమవరం మునిసిపాలిటీ.

ఇందుమూలమున తెలియజేయునదేమనగా, 75 ఆర్. సి. వెత్తి తోట్లు 3' × 2½' (సుంకనిని) సప్లయిచేయుటకు సీలుచేసిన టెండర్లు 31-7-51 నేది సాయంత్రం 4 గంటల వరకు దినువ సంతకముదారుచే తీసుకొనబడును. ప్రతి టెండరుతోను 100/-లు ధరావతు పొమ్ము పంపవలెను. అందులో వాడు రిజిష్టర్డు మెంటు స్పెసిఫికేషన్ టెండరులోనే విస్పష్టముగా తెలుపవలెను.

(సం) ఎం. వెంకటకృష్ణారెడ్డి,
21-7-51. కమీషనరు.

ప్రకటన

ఇందుమూలముగ ఎల్లరకు తెలియజేయునదేమనగా, శ్రీమాన్ అల్లూరు వేంకటాద్రిస్వామి ఆలయ కైంకర్య కార్యనిర్వాహక భక్తకోటి సంఘము (స్థాపితము 1949 రిజిస్టరు నంబరులు S. 27. చట్టము XXI ఆఫ్ 1860) 21-6-1951 నేదీన రిజిస్టరు చేయబడినది. రిజిస్టర్డు ఆఫీసు వరద భవనం, 2, చంద్రప్ప మొదలి వీధి, సాహుకారుపేట, మద్రాసు-1.

(సం) టి. ముత్తుస్వామి పిళ్లై,
యం. జి. విజయరంగం,
జాయింటు ఆనరరీ కార్యదర్శులు,
24.7.51. మద్రాసు.

టెండరు నోటీసు

సదరన్ రైల్వే గ్రెయిను పాపులకు సరుకులను సప్లయి చేయుటకు టెండర్లు,

గ్రెయిను పాపులకు దిగువ సరుకులు సప్లయిచేయుటకు, ఒక్కొక్క జోనుకు ఒక్కొక్క సరుకుకు విడివిడిగా టెండర్లు, చెర్క్, జాయింట్ పర్చేజింగు బోర్డు, సదరన్ గ్రూప్ C/o సూపరింటెండెంటు, రైల్వే గ్రెయిన్ పాపులు, సదరన్ రైల్వే, మద్రాసు లీచ్ స్టేజ్ బిల్డింగ్సు, మద్రాసు-1. 24-7-1951.

1. కంది పప్పు
2. మినపపప్పు
3. శనగపప్పు
4. నువ్వులనూనె
5. కర్రీ ఆయిల్
6. పుప్పు
7. పెసరపప్పు

2. జోన్ I. సదరన్ రైల్వే, మద్రాసు, కావలసిన సరుకులు:

(1) కందిపప్పు
(2) మినపపప్పు
(3) శనగపప్పు
(4) నువ్వులనూనె
(5) కర్రీ ఆయిల్
(6) పుప్పు
(7) పెసరపప్పు

3. జోన్ II. సదరన్ రైల్వే, తిరుచునాపల్లి కావలసిన సరుకులు:

(1) కందిపప్పు
(2) మినపపప్పు
(3) శనగపప్పు
(4) నువ్వులనూనె
(5) కొబ్బరినూనె
(6) పుప్పు
(7) పెసరపప్పు

4. టెండర్లు పెట్టదలచినవారు తమ టెండర్లను నిర్ణీత ఫారములో పంపవలెను. ఫారము ఖరీదు (కిందట రు: 1/- (ఒక్కొక జోనుకు ఒక్కొక సరుకుకు) మద్రాసు, పార్కు టౌన్, సదరన్ రైల్వే పే-మాస్టరు & కాషియర్‌కు చెల్లించి, దిగువ సంతకముదారు ఆఫీసు నుండి పెడ్యూలు, స్పెసిఫికేషనుతో సహా టెండరుఫారము పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు. దాని ఖరీదు వాపసు చేయబడదు.

నిర్ణీతమైన ప్రోఫార్మాలో ఒరిజినలులో ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు పంపితేనే, టెండర్లు విచారింపబడును. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు ప్రోఫార్మా దిగువ సంతకంచారు ఆఫీసునుండి ఉచితముగా పొందవచ్చును.

పన్ను విధింపదగిన ఆదాయము లేక అందువల్ల టాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు ప్రోఫార్మాలో పంపలేని టెండరుదార్లు ఆవిధముగా ఒక ప్రమాణ మూలకమైన ఆఫీడవిటును వ్రాసి దాని యథార్థతను గురించి అందుకు సంబంధించిన ఇన్‌కంటాక్సు ఆఫీసరుచేత గూడ సంతకముచేయించి పంపవలెను.

నోటు:- ఏ టెండరైనను అంగీకరించబడిన తరువాత, గెలుపొందిన టెండరుదారు, ఆయా జోనుకు సంబంధించిన ఆఫీసరు ఇన్‌చార్జి (గ్రెయిన్ పాపులు) గారితో కంట్రాక్టు వ్రాసుకొనవలసి యున్నదనుటయును టెండరు [illegible] స్పష్టముగా తెలిపికొన [illegible]

మద్రాసు లీచ్ స్టేజ్ బిల్డింగ్సు, మద్రాసు-1. 24-7-1951.

'శాంతి' ఉద్యమం లక్ష్యాల వివరణ

డా॥ కిచ్లూ ప్రసంగం

మద్రాసు, జూలై 24: భారత శాంతిసంఘం ఒక రాజకీయపు కేంద్రమాని, కమ్యూనిస్టు (పేరిత వ్యవస్థదాని కాదని భారత శాంతిసంఘ అధ్యక్షుడు డా॥ సైఫుద్దీన్ కిచ్లూ నేడు పైలాపురిలో జరిగిన ఒక బహిరంగ సభలో ఉపన్యసించారు.

శాంతి ఉద్యమము రెండు రకాలుగా వుంది. అంతర్జాతీయ రంగంలో ప్రత్యక్షంగానూ పరోక్షంగా గాని ప్రభుత్వాలప్రమేయం ఏమీ లేకుండా ప్రజలే నిర్వహించు కుంటున్నారు. తృతీయ ప్రపంచ సంగ్రామానికి వ్యతిరేకత ప్రబలించుట ఈ ఉద్యమము యొక్క ప్రధానలక్ష్యం. దేశీయ రంగంలో చూస్తే ఇదొక స్వతంత్ర వ్యవస్థగా పనిచేస్తోంది. ఈ సంఘంలో 12% కి మించి కమ్యూనిస్టులు సభ్యులు లేరు. నేను 40 ఏళ్ళుగా కాంగ్రెసువాదిని. ఇంకా కాంగ్రెసులో వున్నాను. శాంతి సంఘానికి రాజకీయాలు లేవు. ఇండియా ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని ఈ ఉద్యమం బలపరుస్తూవుంది. ప్రపంచ సంగ్రామము వస్తే ఇండియా తటస్థంగా వుండాలనే నెహ్రూ విధానాన్ని వీరు సమర్థిస్తూ వున్నారని డా॥ కిచ్లూ అన్నారు.

కాశ్మీరు సమస్యమీద ఇండియా, పాకిస్తానులకు పోరాటం వస్తే కవున్సిల్ ఎట్లా వుంటుందివగా కాశ్మీరును ఇండియా రక్షించుటవాలా అవసరం అని కిచ్లూ అన్నారు.

సాయంత్రం హైకోర్టు బీచిలో బహిరంగ సభలో ఉపన్యసిస్తూ శాంతి సంఘ లక్ష్యాలను విశదపరచే నిమిత్తం తాను ఇక్కడికి వచ్చానని డా॥ కిచ్లూ చెప్పారు.

గడచిన రెండు యుద్ధాలనుండి దేశాలు తెప్పరిల్లక ముందే మూడవ యుద్ధం గురించి మాటలు ప్రారంభమయ్యాయి. మాటలతో ఆగక యుద్ధాలు కూడా జరుగుతున్నాయి. శాంతి సంఘ స్థాపకులు ఎవరైనా అది రాజకీయపు పెత్తుమాత్రం కాదని చెపుతాను. పాకిస్తాన్ ఇండియాల మధ్య తిగాదా పెట్టి ఆసియా దేశాలలో గందరగోళం కలుగచేయాలని కొన్ని విదేశాలు ప్రయత్నిస్తున్నాయి. వారి విషయంలో ఇండియా కొంత జాగ్రత్తగా వుండాలి. అమెరికాకూటమితో గాని, రష్యా కూటమితో గాని ఇండియాకు సౌఖ్యంలేదు. కాశ్మీరు విషయములో పాకిస్తాన్‌తో వున్న పేచీని ప్రజల అభిమతాన్ని బట్టి తేల్చుకోవచ్చును. ఎన్నో కష్టాలుపడి స్వాతంత్ర్యం సంపాదించుకున్నాము. ఆ స్వాతంత్ర్యమును నిలబెట్టుకోదలచుకున్నాము. దేశంలో శాంతి లేకపోతే ఇది తిరతిరాలకు సాధ్యంకాదని డా॥ కిచ్లూ అన్నారు. సభకు శ్రీ వి. చక్రయ్య చెట్టియార్ అధ్యక్షత వహించారు.

తిరుపతిలో డా॥ కిచ్లూగారి శాంతి ప్రచారం

తిరుపతి, జూలై 21: "పాకిస్థాన్ విదేశాలవారి మద్దతును అండగా చూచుకొని మనపై దౌర్జన్యానికి ఒడిగట్టితే, మన శరీరాలలోని చివర రక్తపుబిందువు నేలరాలేటంతవరకూ మనదేశాన్ని రక్షించుకోవటానికై పోరాడాలి. ఈ పోరాటానికి ముందుగా మనలో మనకు మత కులవర్గ విభేదాలు తొలగిపోవాలి." అని అఖిలభారత శాంతి సంఘ అధ్యక్షుడు డా॥ కిచ్లూగారు స్థానిక శాంతిసంఘ యాజమాన్యాన ఏర్పాటైనసభలో వుపన్యసించారు. మతం పేరు చెప్పి మారణహోమాలు చేసేందుకు ప్రపంచ దేశాలలో ఎవరికీ హక్కులేదన్నారు. ప్రపంచ శాంతి పరిరక్షణకై ప్రాకులాడేముందు స్వదేశంలో శాంతిభద్రతలను సుస్థిరం చేసుకోవలసిన బాధ్యత ప్రతి పౌరునిపైనా వున్నదని హెచ్చరించారు. శాంతి సంఘ కార్యదర్శి మిసెస్ గాంధీగారు ప్రసంగిస్తూ ఈ శాంతి వుద్యమలక్ష్యం ప్రపంచంలో ఎక్కడా యుద్ధాన్నాపడానికి అవకాశం లేకుండా చేయటమే అని చెప్పారు. ప్రపంచ సంస్థగా బలపరచబడిన శాంతిసంఘాన్ని ప్రతివారూ బలపరచాలనీ విరివిగా విరాళాలు ఈయాలని డా॥ కిచ్లూగారు కోరారు. సభకు స్థానిక న్యాయవాది గోపాలాచారిగారు అధ్యక్షత వహించారు.

కో-ఆపరేటివ్ సొసైటీలద్వారా వస్త్రాల పంపిణీ

బళ్లారి, జూలై 23: మార్కెట్లలో మిల్లుగుడ్డలు కుప్పతెప్పలుగా వచ్చిపడి పడుతుంటే కో-ఆపరేటివ్ సొసైటీలకు వీని పంపకానికి తిరిగి పూనుకోవలసిందిగా మద్రాసుప్రభుత్వం కోరవచ్చునని కంట్రోలుదినుసుల డైరెక్టరు పి. ఎస్. విశ్వనాథ అయ్యర్ గారు నేడిక్కడ పత్రికావిలేఖరులతో అన్నారు. పైమాసాంతంలోగా ప్రజలకు వస్త్రాల పరఫరా విస్తారంగా జరిగే అవకాశమున్నట్లు తెలిపారు. వస్త్రపు వ్యాపారులకు మార్కెటులో [illegible] ఎక్కువగా వున్నప్పుడు లైసెన్సు [illegible] మళ్లీ పరఫరా సన్నగిల్లినప్పుడు [illegible] యివ్వకుండా [illegible] జారీ చేయాలని కోరారు. [illegible] వీర్పడుగలదనీ, ఆ కారణం గానే సహకార సంస్థలకు యీ బాధ్యతను కల్పించటం జరుగుతున్నదనీ తెలిపారు.

ఏపర్గంవారి సభలో నైనా మాట్లాడేహక్కు నాకున్నది

కోర్టులో గోపాలన్‌గారి వాదన

హైదరాబాదు, జూలై 24: తాను పార్టీకి చెందినవాడైనా పరిస్థితిదరాబాదు ప్రజలకు ఎన్నికలను గురించి మాట్లాడడానికి నాకు సర్వత్రినా హక్కున్నదని కమ్యూనిస్టు నాయకుడు గోపాలన్ గారు మొన్నటి 144 సెక్షన్ ఉత్తర్వుర్దక్కు తాను పెట్టుకొన్న అర్జీపై తా నేవాదిస్తూ చీఫ్ సిటీ మేజస్ట్రేటుకు తెలియజేశారు.

ఆనాడు జరపదలచుకొన్న సభ అసలు కమ్యూనిస్టు పార్టీవారు ఏర్పాటు చేసిందికాదనీ, ఎవరో యిద్దరు వ్యక్తులు వ్యక్తిగతంగా ఏర్పాటుచేసిందనీ గోపాలన్ గారు వివరించారు. ఇంకొక సభజరిపి, మాట్లాడడానికి తనకు అనుమతి ఇప్పించమని ఆయన కోరారు.

సభాసమావేశకులు హైదరాబాదు కమ్యూనిస్టు పార్టీతో సంబంధం లేనివారుగా గనక వారు నమ్మక మేర్పడితే సభలు జరుపుకోవడానికి తప్పకుండా అనుమతిస్తానన్నారు. చీఫ్ సిటీ మేజస్ట్రేటు గారు.

నిషేధాజ్ఞను జారీ చేయడానికి హేతుభూతమైన కారణాలు నిజమేనట్టి అసిస్టెంటు పోలీసు కమిషనరు సర్దారాలీగారినికూడా కోర్టువారువిచారణ చేశారు. ఆ విచారణలో సర్దారాలీగారు ఇలా చెప్పుకొన్నారు: "గోపాలన్ గారు భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యులైయుండడం నేనెరుగుదును. పేరరకు మటుకు జనరల్ ఎన్నికలను గురించీ, రాజకీయ స్థితిగతులను గురించీ మాత్రమే మాట్లాడదలచి వుండినట్లు వారు చెప్పినా ఆ చర్చల సందర్భంలో, వారు సందుచూచుకుని, అవకాశాన్ని జారిపోనీకుండా, అలవాటు చొప్పున దానిని దేశంలో వర్గవిద్వేషాన్ని రెచ్చగొట్టడానికి వినియోగించవచ్చునని ఒక వర్తమానం నాచెవిని బడింది. అంతే కాకుండా సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడైన బిందూగారికి కమ్యూనిస్టుపార్టీ అంటే జాత్తిగా సరిపడదు. కమ్యూనిస్టులతో అసలు రాజీ ప్రమేయమే కూడదని యీ మధ్య ఆయన ఒక ప్రకటనకూడా చేశారు. అట్లని బహిరంగసభల్లో అసలు కమ్యూనిస్టులను మాట్లాడ నివ్వరాదని నాఉద్దేశ్యంకాదు. కాని ఆ సభల్లోని ప్రసంగాలు చివరకు ఇతర పార్టీల సభ్యులకు ఎక్కడ ఎక్కువ కోపకారణమవుతుందోనని నాఅనుమానం. పైగా జిల్లాల్లో అక్కడక్కడా జరుగుతున్న అరాచక అక్రమాలను గూడా ఈసందర్భంలో మేము గమనించవలసి వచ్చింది."

"జిల్లాల్లో అరాచక అక్రమాలు తొలగిపోవలెనంటే అక్కడినుంచే, పోలీసులనూ, మిలిటరీనీ తీసివేస్తేనే అది సాధ్యపడుతుంది. అందువల్ల ఒక ప్రత్యక్ష లాభంకూడా లేకపోలేదు. ప్రభుత్వానికి దాదాపు 6 కోట్లు ఇందు మూలాన మిగిలిపోతాయి." తీర్పును రేపటికి వాయిదా వేశారు.

వారంలోపల ఏడు హత్యలు

హైదరాబాదు, జూలై 25: ఈ నెల 14-వ తేదీతో అంతమైన వారంలో హైదరాబాదు కల్లోలిత ప్రాంతాల్లో విప్లవవాదులు 7 హత్యలు జరిపినట్లు అధికారిత్వా ప్రకటింపబడింది. ఆ క్రితంవారం ఆరే హత్యలు జరిగాయి.

ఆదివారంలో పోలీసులకూ, విప్లవవాదులకూ జరిగిన సంఘర్షణల్లో 8 గురు విప్లవకారులు చంపివేయబడినట్లూ, ఇద్దరు పోలీసులకు పట్టుబడినట్లూ ప్రకటింపబడింది. వారివద్ద పోలీసులకు కొన్ని తుపాకులు కూడా దొరికాయి.

కల్లోలప్రాంతాలకు అనుకొనివున్న అదిలాబాదు జిల్లాలో విప్లవవాదుల దుండగాలు హెచ్చినాయి. చిల్లరి సంఘటనలుకాక ఆవారంలో ఆజిల్లాలో 2 హత్యలు జరిగాయి.

రజ్వీ ప్రభృతుల దరఖాస్తు

సికిందరాబాదు, జూలై 24: బీబీనగరు డోపిడీకేసులో ముద్దాయిలైన కాశింరజ్వీ, మరి అయిదుగురూ సుప్రీం కోర్టుకు పోవడానికి తమకు అనుమతి యిప్పించమంటూ హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచికి ఇవాళ దరఖాస్తు పెట్టుకొన్నారు. స్పెషల్ ట్రిబ్యూనల్ ఏర్పాటుకు కారణమైన స్పెషల్ ట్రిబ్యూనల్ అసలు నిబంధనే భారతి రాజ్యాంగానికి విరుద్ధమని ముద్దాయిల తరఫున హాజరైన బొంబాయి బారిస్టరు పీర్భాయ్‌గారు వాదించారు.

కమ్యూనిస్టునాయకులతిరిగిపోక

సికిందరాబాదు, జూలై 24: రాజీరాయబారాలనిమిత్తమై వచ్చియుండిన భారతి కమ్యూనిస్టు నాయకులు జ్యోతిబసు, ముజఫర్ అహమద్ గార్లు ఇవాళ ఉదయం కలకత్తాకు వెళ్లిపోయారు. హోంమంత్రి శేషాద్రిగారితో తాము గత ఆదివారంనాడు జరిపిన మంతనాల ఫలితంగా ప్రభుత్వం వారినుంచి అనుకూలమైన జవాబేమైనా వస్తే వారితో తిరువాయి చర్చలు సాగించవలెనని గోపాలన్‌గారు మాత్రం ఇక్కడే ఉండిపోయారు.

నిషేధాజ్ఞ రద్దుకు నిరాకరణ

తగినంత కారణం కనబడదని తీర్పు

హైదరాబాదు, జూలై 25: మొన్న 21-వ తేదీనాడు తాము మాట్లాడదలచుకొని యుండిన సభలను నిషేధిస్తూ జారీ అయిన నిషేధాజ్ఞను రద్దుచేయ వలసిందిగా కోరుతూ ఎ. కె. గోపాలన్ గారు పెట్టుకొన్న అర్జీని చీఫ్ సిటీ మేజస్ట్రేటుగారు ఇవాళ కొట్టివేశారు. వమన్ జారీ చేసిన ఉత్తరువును ఇప్పుడు రద్దు చేయడానికి 'తగినంత' కారణం కనబడదని ఆయన అన్నారు.

27-వ తేదినాడు ఇంకొక సభ జరుపుకోవడానికి అనుమతి కోరుతూ గోపాలన్‌గారు పెట్టుకొన్న మరొక అర్జీని కూడా ఆయన కొట్టివేశారు.

ఈతీర్పు ఇచ్చినప్పుడు గోపాలన్ గారు కోర్టులో హాజరులేరు. దీనిపై హైకోర్టులో రివిజన్ అర్జీ దాఖలు చేస్తామని గోపాలన్‌గారి వకీలు మాన్‌బోగ్ గారు చెప్పారు.

కమ్యూనిస్టు సూచనలకు ప్రభుత్వం జవాబు

హైదరాబాదు, జూలై 24: తెలంగాణా సమస్యను గురించీ, అది తీరే పద్ధతిని గురించి భారతి కమ్యూనిస్టు నాయకులు ఈ మధ్య చేసిన సూచనలకు హైదరాబాదు ప్రభుత్వంవారు తమ జవాబును బహుశా రేపటిదినం గోపాలన్ గారికి అందజేయవచ్చు.

సిరువెళ్ల తాలూకాగ్రామంపై కమ్యూనిస్టుల దాడి

కర్నూలు, జూలై 25: ఇచటికి 60 మైళ్ళ దూరంలో సిరువెళ్ల తాలూకాకు చెందిన పెద్ద కంబాలూరు గ్రామంపై గత సోమవారంనాడు పార్టీనినాదాలు చేసుకొంటూ, యూనిఫారము లుధరించిన కొంతమంది సాయుధ కమ్యూనిస్టులు దాడిచేసినట్లు నేడిచటికి వర్తమానం వచ్చింది. కమ్యూనిస్టులు ఆగ్రామంలో లక్కిపెట్టి సుబ్బరాయుడుగారి యింటిపై బడికొంతి ఆస్తిని, నగలను దోచుకొన్నారు. పొరుగు ఇండ్లలో నిద్రిస్తున్న యిద్దరు స్త్రీల వంటిపై నగలనుకూడా అపహరించుకొని వెళ్ళారట. స్వ. బి.

కర్నూలుకు మంత్రి ఎ. బి. శెట్టిగారి రాక

కర్నూలు, జూలై 23: ధ్వవసాయ శాఖామంత్రి ఎ. బి. శెట్టిగారు మొన్న నిక్కడకువచ్చి పశువైద్యశాలను చూచారు. మామిడాలపాడులో వరదరాజులు నాయుడుగారు నడుపుతున్న వ్యవసాయ ఆదర్శకేంద్రాన్ని కూడా సందర్శించారు. మంత్రిగారు నిన్న వుదయం యిక్కడనుండి నంద్యాలకు [illegible]

ఉరవకొండ నీటి సరఫరా స్కీము

ఉరవకొండ, జూలై 21: ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సభ్యుడు, స్థానిక పంచాయతీబోర్డు అధ్యక్షుడు సందా నారాయణప్పగారు యిలా తెలుపుతున్నారు:

"మద్రాసు ప్రభుత్వపు శానిటరీ ఇంజనీయరుగారు యీ 19 వ తేదీన పురవరకొండకు వచ్చారు. ఇదివరలో నీటి సరఫరా స్కీము విషయమై, హంగరీవదిలో "బిరురుకొంతిము" అను పల్లెవద్ద పరిశోధనలు జరిపిన స్థలమును దర్శించి వచ్చారు. తయారయి సిద్ధముగానున్న అందనాలు ప్లానులు ప్రభుత్వ ఆమోదానికి పంపుతూ, త్వరలో పనిని ప్రారంభించే ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు."

పాకిస్తాన్‌లో ఏ. ఆర్. పి. శిక్షణ చర్యలు

లాహోరు, జూలై 22: లాహోరు నగరంలోను, తదితర పాక్ పంజాబు పట్టణాల్లోను పాకిస్తాను ప్రభుత్వం బాంబుఅవుట్ తరిఫీదులకు ఏర్పాట్లు చేస్తున్నది.

ముస్లింలీగు కార్యవర్గ తీర్మానం

కరాచీ, జూలై 22: పాకిస్తాన్ ముస్లింలీగు కార్యవర్గం నేటి సాయంత్రం యిక్కడ అత్యవసర సమావేశం జరిపి "పాకిస్తాన్ సరిహద్దులవద్ద భారతీయ సైన్యాల కేంద్రీకరణ" విషయమై చర్చించింది.

తూర్పు బెంగాలు, పశ్చిమ పంజాబు, సింధు పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రం, ఈ నాల్గు రాష్ట్రాల ప్రధాన మంత్రులు కార్యవర్గంలో సభ్యులే అవడంచేత, పాకిస్తాన్ ప్రధాని తోపాటు వీరు కూడ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం గంట 45 నిముషాలకుపైగా జరిగింది.

కార్యవర్గసమావేశాంతాన ఈక్రింది విధంగా ఒక తీర్మానం చేసింది:—

"పాకిస్తాన్ సరిహద్దులవద్ద భారతీయ సైన్యాల కేంద్రీకరణవల్ల ఏర్పడిన ప్రమాదపరిస్థితిని కార్యవర్గం గుర్తించింది. భారతీయ సైన్యాలను ఉపసంహరించ వలసిందని కోరుతూ పాకిస్తాన్ ప్రధాని లియాకతాలీఖాన్ చేసిన ప్రతిపాదనను కార్యవర్గం పూర్తిగా బలపరుస్తున్నది."

ప్రస్తుత పరిస్థితిలో ముస్లింలీగు కర్తవ్యం ఏమిటి అనేవిషయమై కార్యవర్గం సాకల్యంగా చర్చించి కొన్ని నిర్ణయాలకు వచ్చినట్లున్నా, దేశమంతటా పారదర్శన ఏర్పాట్లు చేయటం ముఖ్యంగా అవసరం అని కార్యవర్గం అభిప్రాయపడ్డట్టున్నా తెలుస్తున్నది. వివిధ రాష్ట్రాల ప్రధానమంత్రులు తమ తమ రాజధానులకు లేదు ప్రాదున తిరిగి వెళ్ళారనీ, వెళ్లీ వెళ్లడంతోనే కార్యవర్గ నిర్ణయాలను అమలుజరపడానికి వారు ఉపక్రమిస్తారనీ, పాకిస్తాన్ ప్రభుత్వవర్గాలు చెల్లడించాయి.

పాకిస్తాన్ ప్రధాని లియాకతాలీఖాన్ ఈవేళ కరాచీలోని ఆక్లింగు బ్రిటిష్ హైకమీషనర్‌తో కలిసి విందారగిస్తాడు.

పాకిస్థాను ఏజంటు అరెస్టు

కలకత్తా జూలై 24: పు. పంజాబు రావలపిండీ వాస్తవ్యుడగు ఇక్బాల్ హుస్సేనును రైల్వే పోలీసులు గత సాయంకాలం డంబంవద్ద అరెస్టు చేశారు. ఈతడు పాకిస్థాన్ ఏజంటని అనుమానిస్తున్నారు. అతనివద్ద నున్న ఒకనాటు తుపాకిని, మందుగుల 12 తోడాలను పోలీసులు వశపరుచుకొనిరి:

ఎన్నికలలో ప్రజాపార్టీ చిహ్నం

మద్రాసు, జూలై 24: శాంతి అభ్యుదయాలకు చిహ్నమయినపుప్పాన్ని రాబోయే ఎన్నికలలో ప్రజాపార్టీవారు తమసంకేతంలగా వాడుకొనున్నారు. ఈ విషయాన్ని కిసాన్ మజదూర్ ప్రజాపార్టీ కార్యదర్శికి సిద్దిక్ అలీగారు తమిళనాడు ప్రజాపార్టీ ఆహ్వాన సంఘాధ్యక్షుడు ఎ. ఆర్. వి ఆచార్ గారికి వ్రాసిన లేఖలో తెలిపారు.

క్రీడారంగం

ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, జూలై 25: ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటునందునిన్న సాయంకాలం మివర్యా క్లబ్బు జట్టునకు, ఇండియన్ రైల్వే ఇన్స్టిట్యూట్ జట్టునకు జరిగిన ఆటయందు మివర్యా జట్టు గెలుపొందినది. ఈజట్టు మెత్తం వాలును గోలులు చేసింది. రైల్వే ఇన్స్టిట్యూట్ జట్టు ఒక్క గోలు కూడ చేయలేకపోయింది.

నేడు బి.అండ్ సీ. మిల్సుకు, శివాజీ మెమోరియల్ ఫుట్‌బాల్ క్లబ్బుకు ఆట జరుగుతుంది.

ఎం. యు. సి. హాకీ

మద్రాసు యునైటెడ్ క్లబ్బు హాకీ టూర్నమెంటు నందు మంగళవారం సాయంకాలం, చీపాక్ వాండరర్సు జట్టునకు, సెంగల్పట్టు రిజర్వు పోలీసు జట్టునకు 'డ్రా' అయినది. నేడు వి. ఎ. ఎఫ్. తాంబరం జట్టునకు, గవర్నమెంటు ట్రాన్సుపోర్టు (బి) జట్టునకు ఆట జరుగుతుంది.

యూరపులో ఇండియా ఫుట్‌బాల్ జట్టు పర్యటన

కలకత్తా, జూలై 24: అఖిల భారత ఫుట్‌బాల్ ఫెడరేషన్, యీ సంవత్సరం యూరపులో పర్యటించుటకు గాను ఒక ఫుట్‌బాల్ జట్టును పంపబోతున్నదని తెలుస్తున్నది. ఆగస్టులో జరిగే ఆఫ్ఘనిస్తాన్ స్వాతంత్ర్యోత్సవాల సందర్భంలో కాబూలులో ప్రదర్శన ఆట ఆడుటకుగాను ఇండియా ఫుట్‌బాల్ జట్టు ఒకటి వస్తున్నది.

రేడియో

జూలై 27 శుక్రవారం

విజయవాడ

ఉ. 7 తెలుగున వా॥ 7.15 మద్రాసు (బి) వలె 7-30 మద్రాసు వలె 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు చూడబోవుట నక్షత్ర పరిశోధనశాల రూపకము మద్రాసు త్యాగరాయనెట్టి హైస్కూలు విద్యార్థులు సంగీత పాఠము 1 మద్రాసు (బి) వలె 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1.50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు ప్రశ్నలు జవాబులు రామకృష్ణా మిషన్ పాఠశాలా విద్యార్థులు హిందీపాఠము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు కుటీర పరిశ్రమలు తివాసీ పరిశ్రమ పందిరి మల్లికార్జునరావు పాడు కథ కథలినంపద ముత్యాలు ప్రసంగం బి. పద్మనాభ అయ్యంగార్.

సా॥ 5-30 కుంకంగుంట పైడుల్ సాహిబ్ నాదస్వరం 6 ఆంగ్లమున వా॥ 6.10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామస్థుల కార్యక్రమం సంస్కృతి ప్రగతి నుమేరియస్లు ప్రసంగం తత్వం విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం సాంఘికము రూపకము 7-30 సంగీతకచేరి 7-45 భరతనాట్యము నృత్యము ప్రసంగం బి. తాండవకృష్ణ 8 భక్త శుకుంతల హరికథా కాలక్షేపం అక్కిపెడి త్రిరామకర్ణ భాగవతార్ 9 ఆంగ్లమున వా॥ 9-15 చిత్రవాణి (బి) చెంచులక్ష్మి గొల్లభామ, సాజన్, శారద 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతము 7-30 పి. ఎస్. లక్ష్మి 8 ఆంగ్లమున వా॥

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహిళామందలి తమిళమున 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 పిలిం సంగీతం (బి) 2-10 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (బి).

సా॥ 5-30 ఎస్. కనకం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 హెచ్. శంకరభాగవతార్ 7 పిలిం సంగీతం (బి) 7-30 మీరా (బి) 7-45 జంత్రనమ్మేళనము 8 గ్రామ్యసంగీతం (బి) మినర్వాగ్. విమల్‌పట్టీ. జాయ్‌రసూలన్‌బాయ్ అక్తరీబాయ్ 8-15 టి. జ్ఞానాంబార్ 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రసంగం9-30 (బి) వలె 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) కె. వి. కేశవభాగవతార్ సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం 7-30 (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు